క్లుప్తంగా

అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతి

మంగళగిరి: అంబులెన్స్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. శనివారం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరంలోని ఆటోనగర్ టిడ్కో నివాసాల వద్ద ఆత్మకూరుకు చెందిన మామిడి దయాకర్(45) టిడ్కో ఇళ్ల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసి రోడ్డుపైకి టిఫిన్ కోసం వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన అంబులెన్స్ ఢీకొట్టడంతో దయాకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ దయాకర్ మృతి చెందాడు.

పుట్టినరోజే విషాదం

మంగళగిరి: నగరంలోని ఎల్‌బీ నగర్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎల్‌బీ నగర్‌కు చెందిన మాచవరపు శ్రీనివాస్, అనూషల కుమారుడు తిరుమలేష్(15)ది శుక్రవారం పుట్టిన రోజు కావడంతో వేడుకలు నిర్వహించారు. సాయంత్రం స్నేహితులతో కలిసి డాబాపైకి వెళ్లి ఆడుకుంటున్న తిరుమలేష్ డాబాపై నుంచి జారిపడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందు తూ శనివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం



మంగళగిరి: నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) పేర్కొన్నారు. నగరంలో ఆత్మకూరు తాగునీటి పథకం ఆవరణలో రూ.3 కోట్లతో నూతనంగా నిర్మించిన మొహబూబ్ షంషేర్‌ఖాన్ మెమోరియల్ స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పూర్తికాగా శనివారం నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి ఎమ్మెల్యే ఆర్కే ప్రారంభించారు.



శివాలయంలో సరస్వతి దేవి అలంకారంలో..



కనకదుర్గ ఆలయంలో దుర్గాదేవిగా..



వడ్డమాను రామలింగేశ్వర స్వామి ఆలయంలో సరస్వతీ అలంకారంలో ..

పాహిమాం.. పరమేశ్వరీ..

దసరా నవరాత్రుల మహోత్సవాలు శోభాయమానంగా కొనసాగుతున్నాయి. పాహిమాం.. జగజ్జననీ.. పాహిమాం అంటూ భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.

– మంగళగిరి, తాడేపల్లిరూరల్, తాడికొండ

ఆరోగ్య సురక్ష.. అందరికీ రక్ష

ఫిరంగిపురం: రాష్ట్రంలో నూటికి నూరుశాతం పథకాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని వేమవరంలో నుదురుపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్యసురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సురేష్‌కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భావించి పని చేస్తున్నారని చెప్పారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, సర్పంచ్ ఎం.శివకుమారి, ఎం.సుధాకరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామి రెడ్డి వైద్యులు పాల్గొన్నారు.

మంగళగిరి: నగరంలోని కొప్పురావుకాలనీ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించగా అడిషనల్ కమిషనర్ హేమామాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరాజు, వైద్యులు, సిబ్బంది పాల్గొని రోగులకు వైద్య సేవలందించి మందులు అందజేయడంతో పాటు గర్భిణులకు పోషకాహారం పంపిణీ చేశారు.

తాడేపల్లిరూరల్: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని వైఎస్సార్ సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడేపల్లి జేసీఎస్ కన్వీనర్ ఈదులమూడి డేవిడ్ రాజు అన్నారు. శనివారం ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి సీతానగరం ప్రభుత్వ ఆసుపత్రి, కార్పొరేషన్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, మేనేజర్ పి. శ్రీనివాసరావు, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

• దుగ్గిరాల మండల పరిధిలోని పెదకొండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి దానబోయిన సంతోష రూపవాణి, జడ్పిటిసి సభ్యురాలు మేకతోటి అరుణ లు విచ్చేశారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్ అందజేస్తున్న కత్తెర సురేష్‌కుమార్, జెడ్పీటీసీ కత్తి రేణమ్మ

కేఎల్‌యూలో ముగిసిన సమ్యక్ వేడుకలు



వేడుకలను ప్రారంభిస్తున్న వీసీ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, చిత్రంలో ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్

తాడేపల్లిరూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన సమ్యక్ వేడుకలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిథిగా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, గౌరవ అతిథులుగా ఆసియా పసిఫిక్ వేవిన్ హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ పి.వంశీధర్, అపిటా(ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమి) సీఈఓ కోటిరెడ్డి, కేఎల్‌యూ పూర్వ విద్యార్థి, కో ఫౌండర్ సీటీవో స్కొనైజ్ డాక్టర్ శశాంక్ దారా పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అద్భుతాలు సాధించాలంటే సాధారణ సమస్యలకు పరిష్కారాలను సాంకేతిక పరిజ్ఞానంతో శోధించి, సాధించాలన్నారు. అనంతరం ఇటీవల కేఎల్‌యూ శాట్‌ను రూపొందించి విజయవంతంగా ప్రయోగించిన విద్యార్థులను డాక్టర్ శరత్‌కుమార్, డాక్టర్ శ్రీకావ్యలను అభినందించారు. సమ్యక్ చైర్మన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ మాట్లాడారు. సాంకేతిక సదస్సుకు దేశవ్యాప్తంగా అయా కళాశాలలు, యూనివర్శిటీలకు చెందిన సుమారు 20 వేల మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకున్నారని వివరించారు. సాంకేతిక సదస్సులో అత్యంత ప్రతిభకనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. చైర్మన్‌లుగా డాక్టర్ ఎ.శ్రీనాథ్, డాక్టర్ బి.జయకుమార్ సింగ్ వ్యవహరించారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు పాల్గొన్నారు.